క్లుప్తంగా

పింఛన్లు రద్దుచేయొద్దు..

ముదిగొండ: అర్హులైన బోదకాలు వ్యాధిగ్రస్తుల పింఛన్లు తొలగించొద్దని మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో సభ్యులు తీర్మానం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ సామినేని హరిప్రసాద్ అధ్యక్షతన మండల పరిషత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు శాఖలవారీగా అధికారులు సమాధానాలు చెప్పారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు పసుపులేటి దుర్గ, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ సూర్యనారాయణ, డీటీ దామోదర్, వైస్ ఎంపీపీ దామోదర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను వినియోగించుకోవాలి

చింతకాని: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు పరీక్షలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు పర్చగాని తిరుపతికిశోర్ సూచించారు. మండలంలోని చినమండవలో ఏర్పాటుచేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ఉచితంగా పరీక్షలు చేయడమే కాక అవసరమైన కళ్ల అద్దాలను అందజేస్తారని తెలిపారు. సర్పంచ్ కాశిమాల వెంకట్రావమ్మ, ఎంపీడీఓ శ్రీనివాసరావు, వైద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంపీఓ మల్లెల రవీంద్రప్రసాద్‌తో పాటు పర్సగాని వీరబాబు, నారపోగు యాకోబు, కృష్ణారావు, పురుషోత్తంరావు పాల్గొన్నారు.

తూర్పులోకవరంలో..

కల్లూరురూరల్: మండలంలోని తూర్పులోకవరం గ్రామంలో మంగళవారం కంటివెలుగు కార్యక్రమాన్ని మండల పరిషత్ అధ్యక్షుడు బీరవెల్లి రఘు, సర్పంచ్ తడికమళ్ల నాగేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బుర్రి భవాని, డీసీసీబీ డైరెక్టర్ లక్ష్మణ్‌రావు, వైద్యాధికారి మహేశ్వరరావు, రామారావు, వాణి, రాజేశ్, రియాజ్, పద్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి


మాట్లాడుతున్న గల్లా సత్యనారాయణ

బోనకల్: ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసి, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బట్టు సత్యనారాయణగౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అన్నారు. మండలంలోని రావినూతల గ్రామంలో మధిర నియోజకవర్గంలోని 5 మండలాల ఇన్‌చార్జ్‌ల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అన్ని మండలాల్లోని బూత్‌స్థాయిలో కమిటీలను పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్, విష్ణు, పెరుమాళ్లపల్లి విజయరాజు, ఏలూరి నాగేశ్వరరావు, భిక్షపతి, తాళ్లూరి సురేశ్, జంపాల రవి పాల్గొన్నారు.

శ్మశానవాటికను ఆక్రమించారని ధర్నా

బోనకల్: మండలంలోని కలకోట గ్రామంలో ఎస్సీలకు చెందిన శ్మశానవాటిక ఆక్రమణకు గురైందని ఆరోపిస్తూ గ్రామస్తులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు రాజకీయ నాయకులను ఆసరాగా చేసుకుని సమాధులను జేసీబీలతో తొలగించి.. శ్మశానవాటికను ఆక్రమించుకున్నారన్నారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్వేత కు వినతిపత్రం అందజేశారు. అబ్బూరి ప్రసాద్‌రావు, రాజు, జంగం ప్రసాద్‌రావు, దోర్నేసు, అబ్బూరి బాబు, బండి ప్రభాకర్, ఏసుబందెల ముత్తయ్య, సుంకర వెంగళరావు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు పంపిణీ

చింతకాని: విద్యార్థులు కష్టపడి చదువుతూ ఉన్నతస్థాయికి చేరుకోవాలని సర్పంచ్ నారపోగు కొండల్‌రావు ఆకాంక్షించారు. మండలంలోని సీతంపేట ప్రాథమికోన్నత పాఠశాలలోని 6, 7వ తరగతి విద్యార్థులకు గ్రామ సర్పంచ్ పరీక్ష ప్యాడ్లను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజయ్య, పంచాయతీ కార్యదర్శి రాజేశ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కళాకారుడికి సన్మానం

మధిర: మధిరకు చెందిన రంగస్థల కళాకారుడు డాక్టర్ నిభానుపూడి సుబ్బరాజుకు పురస్కారం లభించింది. హైదరాబాద్ రవీంద్రభారతిలో తాజాగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయనకు వైకే నాగేశ్వరరావు స్మారక రంగస్థల పురస్కారాన్ని అందించి సత్కరించారు. ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ నాటక రంగాన్ని బలోపేతం చేసి భావితరాలకు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

పూలే జీవితం స్ఫూర్తిదాయకం..

బడుగు బలహీన వర్గాల అభివృద్ధిని కాంక్షించి.. దాని కోసం అహర్నిశలు కృషిచేసిన జ్యోతిబాపూలే జీవితం నేటితరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలతోపాటు ఇతర కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలుచోట్ల ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టారు. పూలే చేసిన సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

-సాక్షి నెట్‌వర్క్


వైరా: నివాళులర్పిస్తున్న ఎంపీలు నామ, వద్దిరాజు, పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్యే రాములునాయక్


ఎర్రుపాలెం: నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు


కల్లూరు: నివాళులర్పిస్తున్న నాయకులు


బోనకల్: నివాళులర్పిస్తున్న వామపక్ష నాయకులు


సత్తుపల్లిటౌన్: నివాళులర్పిస్తున్న నాయకులు


ఏన్కూరు: పూలే జయంతి నిర్వహిస్తున్న దృశ్యం


కొణిజర్ల: నివాళులర్పిస్తున్న వామపక్ష నాయకులు

15న పొంగులేటి క్యాంపు కార్యాలయం ప్రారంభం

ముదిగొండ: ఈ నెల 15న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ప్రారంభం కానున్నట్లు పొంగులేటి వర్గీయుడు జూలకంటి సంజీవరెడ్డి తెలిపారు. ముదిగొండలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముదిగొండలో కార్యాలయం ప్రారంభోత్సవానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వస్తున్నారని చెప్పారు.

ముగిసిన గురువమ్మతల్లి జాతర


స్త్రీ వేషధారణలో వస్తున్న పురుషులు

కారేపల్లి: మండల కేంద్రంలో జరుగుతున్న శ్రీగురువమ్మతల్లి జాతర మంగళవారంతో ముగిసింది. ఐదు రోజులుగా వైభవంగా సాగిన జాతరలో చివరి రోజు పూలకప్పెర, బోనాల సమర్పణ నిర్వహించారు. పూలకప్పెరలో భాగంగా.. పురుషులు స్త్రీ వేషధారణలో జాతర ప్రాంగణానికి ప్రదర్శనగా చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.

ప్రశాంతంగా ముగిసిన ఎస్సెస్సీ పరీక్షలు


మధిర: కేంద్రం నుంచి వస్తున్న విద్యార్థులు


ఎర్రుపాలెం: పరీక్ష రాసి వెళ్తున్న విద్యార్థులు

మధిర/ఎర్రుపాలెం: మధిర మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో పరీక్ష నిర్వహణకు ఉపాధ్యాయులతో పాటు పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ సహకరించారని ఎంఈఓ వై.ప్రభాకర్ తెలిపారు. ఈ ఏడాది మండలం నుంచి 1,037 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు. కాగా, పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ ఇళ్లకు బయలుదేరారు. ఇక ఎర్రుపాలెం మండలంలో సైతం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. చివరి రోజు పరీక్ష ముగియగానే వసతిగృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉంటున్న విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి సంతోషంగా ఇంటిముఖం పట్టారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి


కొణిజర్ల: వినతిపత్రం ఇస్తున్న నాయకులు


తల్లాడ: వినతిపత్రం ఇస్తున్న ప్రజాపంథా నేతలు

కొణిజర్ల/తల్లాడ: ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి రైతులు నష్టపోకుండా చూడాలని ప్రగతిశీల రైతు సంఘం నాయకులు కోరారు. కొణిజర్ల తహసీల్దార్ దొడ్డారపు సైదులుకు మంగళవారం వినతిపత్రం అందజేశాక సంఘం వైరా, కల్లూరు డివిజన్ కార్యదర్శి పాశం అప్పారావు మాట్లాడారు. ప్రైవేట్ వ్యాపారులు రంగప్రవేశం చేయకముందే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలని, ఇటీవల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నాయకులు వడ్డే సత్యం, మేడి కొండలు, కోయిడ లక్ష్మీనారాయణ, భాస్కర్, వెంకన్న పాల్గొన్నారు. అలాగే, తల్లాడ తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాపంథా కల్లూరు డివిజన్ కార్యదర్శి ఎ.వెంకన్న ఆధ్వర్యాన వినతిపత్రం అందజేయగా నాయకులు ఎస్‌కే లాల్‌మియా, కొండె వెంకటేశ్వరరావు, డి.శ్రీనివాసరావు, రమణ, వెంకన్న, కుమారి, పుల్లమ్మ, సత్యం, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

నిరుద్యోగులకు అండగా వైఎస్సార్ టీపీ

తల్లాడ: నిరుద్యోగులకు వైఎస్సార్‌టీపీ అండగా ఉంటూ వారి సమస్యలపై పోరాడుతుందని పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గడిపల్లి కవిత తెలిపారు. తల్లాడలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో టీ–సేవ్ పోస్టర్లను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ప్రశ్నపత్రాల లీకేజీతో నిరుద్యోగుల భవిష్యత్ గందరగోళంగా మారిందని తెలిపారు. కాగా, లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులందరికీ శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు. నాయకులు రామునాయక్, జె.నరసింహారెడ్డి, అప్పిరెడ్డి, వడ్డే రామారావు, అక్కల హరీశ్‌రెడ్డి, మహ్మద్ జానీ పాల్గొన్నారు.


టీ-సేవ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కవిత, నాయకులు

ఆటోడ్రైవర్‌కు విద్యార్థుల సన్మానం


ఆటోడ్రైవర్ లతీఫ్‌ను సన్మానిస్తున్న విద్యార్థులు

వైరారూరల్: ఆర్టీసీ బస్సు సదుపాయం లేని గ్రామం నుంచి పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులను రోజూ తన ఆటోలో ఉచితంగా పరీక్ష కేంద్రానికి తరలించి మానవత్వం చాటుకున్నారు ఓ ఆటోడ్రైవర్.. మంగళవారం పదో తరగతి పరీక్షలు ముగిశాక విద్యార్థులు సదరు ఆటోడ్రైవర్‌ను సన్మానించారు. మండలంలోని కేజీ సిరిపురం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ షేక్ లతీఫ్ పుణ్యపురం గ్రామం నుంచి వైరాకు ఆర్టీసీ బస్సు సదుపాయం లేనందున పదో తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో ఇబ్బంది పడకుండా నిత్యం తన ఆటోలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాడు. విద్యార్థులను పరీక్ష కేంద్రానికి తీసుకొని రావడమే కాకుండా పరీక్ష ముగిసిన తర్వాత విద్యార్థులను సిరిపురం, పుణ్యపురం గ్రామాల్లో దింపాడు. దీనికి కృతజ్ఞతగా విద్యార్థులు పరీక్షలు ముగిసిన సందర్భంగా ఆటోడ్రైవర్ లతీఫ్‌ను సన్మానించడమే కాకుండా కేక్ కట్ చేయించి ధన్యావాదాలు తెలిపారు.

మహాయాగం వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

మధిర: మండలంలోని మడుపల్లిలో శ్రీరాజరాజ నరేంద్ర స్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా 22 నుంచి 26 వరకు మహాయాగం నిర్వహించనుండగా మంగళవారం వాల్‌పోస్టర్లను ఆలయంలో ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, కౌన్సిలర్ తొగరు వరలక్ష్మితో పాటు వెంకటరెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న విద్యాలత

చెక్కులు పంపిణీ


చెక్కులు అందిస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజు

బోనకల్: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బందం శ్రీను, బానోతు కొండ, మల్లికార్జున్, నాగేశ్వరరావు, సుధాకర్‌రావు, మోదుగుల నాగేశ్వరరావు, తమ్మారపు బ్రహ్మయ్య, కృష్ణ పాల్గొన్నారు.

దీక్షను జయప్రదం చేయాలి

ఎర్రుపాలెం: రాహుల్‌గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి కోరారు. మండలంలోని రాజులదేవరపాడు గ్రామంలో మంగళవారం రాత్రి నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, నిరంకుశ విధానాలకు నిరసనగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క జై భారత్ సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. బండారు నర్సింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, తల్లపురెడ్డి నాగిరెడ్డి, కోటపాటి రంగారావు, మల్లెల లక్ష్మణ్‌రావు, పిచ్చిరెడ్డి, బాబూరావు, వెంకటనర్సయ్య, రామకృష్ణ, శ్రీను, శాంతయ్య, జనార్దన్, వెంకటరెడ్డి, వీరయ్య, ఏడుకొండలు పాల్గొన్నారు.

విద్యార్థుల ఎంపిక

సత్తుపల్లిరూరల్: స్థానిక మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన హ్యూమన్ క్యాపిటల్ సొల్యూషన్స్ కంపెనీ మంగళవారం క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించింది. కళాశాలకు చెందిన 68 మంది విద్యార్థులు రూ.2.60 లక్షల వార్షిక వేతనంతో ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ హరికృష్ణ తెలిపారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ హరికృష్ణ, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, సెక్రటరీ, కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్ అభినందించారు.

ప్రజల దాహార్తి తీర్చాలి

ఏన్కూరు: వేసవిలో బాటసారుల దాహం తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయని.. ఈ విషయంలో అందరూ ముందుకు రావాలని ఎస్‌ఐ సాయికుమార్ సూచించారు. మండల కేంద్రంలో శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి కమిటీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్‌ఐ మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. కమిటీ సభ్యులు గోరంట్ల శ్రీనివాస్‌చౌదరి, గుమ్మడెల్లి నాగేశ్వరరావు, కంభంపాటి రంగారావు, మేడ ధర్మారావు, పసుమర్తి వెంకట రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

కారేపల్లి: సీసీ కెమెరాలు నేరాలను అదుపు చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయని కారేపల్లి సీఐ నూనె వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం రాత్రి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డులో సీసీ కెమెరాల ఏర్పాటుపై కారేపల్లి ఎస్‌ఐ పుష్పాల రామారావు ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల కంటే ఎక్కువగా పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సిద్ధంశెట్టి చిన్ననాగేశ్వరరావు, సురభి నరసింహారావు, అనుమల నర్సయ్య, మల్లెంపాటి శ్రీనివాసరావు, భట్టు చిన్నా, శంకర్, చింతా రాజేందర్, సిద్ధంశెట్టి పెద్ద నాగయ్య, భిక్షం, నాగరాజు, మౌలాలి, షరీఫ్, రాకేశ్, నెహ్రూ, కృష్ణ, పద్మారావు పాల్గొన్నారు.

ప్రతీ వ్యాఖ్యకు మూల్యం తప్పదు


మాట్లాడుతున్న రాజశేఖర్, పక్కన మున్సిపల్ చైర్మన్ జైపాల్ తదితరులు

వైరా: ఎమ్మెల్యే రాములునాయక్ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై చేసిన ప్రతీ వ్యాఖ్యకు త్వరలో మూల్యం చెల్లించక తప్పదని మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ అన్నారు. వైరాలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎంపీ పొంగులేటి నిర్వహిస్తున్న సమ్మేళనాలకు వస్తున్న స్పందన తట్టుకోలేక బీఆర్‌ఎస్ నేతలు అవాకులు చెవాకులు పేలుతున్నారన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, నాయకులు బానోత్ విజయాబాయి, మిట్టపల్లి నాగి, దార్న రాజశేఖర్, షేక్ రహీం, ఫణితి సైదులు, మచ్చా రామారావు, కన్నెగంటి హుస్సేన్, జాలాది రామకృష్ణ, ఐలూరి మోహన్‌రెడ్డి, పర్సా వెంకట్‌గౌడ్, మేడిశెట్టి కృష్ణ, బొగ్గుల వాసిరెడ్డి, గుగులోత్ విజయ, షేక్ షావుద్దీన్ పాల్గొన్నారు.

కల్లూరు: కల్లూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా కల్లూరులో వారు మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏపార్టీలో చేరినా ఆయనతోపాటు నడుస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ధరావత్ మోహన్‌నాయక్, కుక్కా నాగమ్మ, కాటేపల్లి కిరణ్‌కుమార్, గుగులోత్ ప్రసాద్, యాసా వెంకటేశ్వరరావు, మట్టూరి జనార్దన్, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, లక్కిరెడ్డి ఏసురెడ్డి, చంపసాల వెంకట కృష్ణ, గౌర్రెపాటి రఘురాం, నోటి కృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, బసవ శ్రీకాంత్, షకీల్, ఎస్‌కే ఉస్మాన్, జోనెబోయిన గోపాల్‌రావు, చింతకాయల నర్సింహారావు, బండి వీరబాబు, ఉబ్బన శ్రీను, రంగు లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సాయం పొంది విమర్శించడం సరికాదు

వేంసూరు: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై విమర్శలు చేస్తున్న వారంతా గతంలో ఆయన నుంచి సాయం పొందిన వారేనని.. ఇప్పుడు విమర్శించడం గర్హనీయమని పొంగులేటి వర్గీయులు పేర్కొన్నారు. మండలంలోని మర్లపాడులో మంగళవారం పలువురు నాయకులు మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటివరకు 600 మంది నాయకులు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేశారని చెప్పారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, నాయకులు అట్లూరి సత్యనారాయణరెడ్డి, గుగులోతు బాషానాయక్, భీమిరెడ్డి చెన్నకేశవరెడ్డి, గడిపర్తి శ్రీనివాసరావు, జమ్ముల కోటిస్వామి, బండి శ్రీనివాసరెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కనమతరెడ్డి రంగారెడ్డి, చీపు కృష్ణ, కారుమంచి ప్రసాద్, రావి సత్యనారాయణ, వంగూరు లక్ష్మి, కాంతరెడ్డి, ఒగ్గు సత్యనారాయణరెడ్డి, చెన్నారావు, మందపాటి శ్రీధర్‌రెడ్డి, వంట్ల సుబ్బారావు, జమ్ముల శ్రీనివాసరావు, ఈడా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విజయ కళాశాలలో 'టాస్క్' శిక్షణ


టాస్క్ శిక్షణను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ జాన్‌బాబు

కొణిజర్ల: మండల పరిధిలోని విజయ ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్, నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యాన పైథాన్ ప్రోగ్రామింగ్‌పై మూడు రోజుల శిక్షణను మంగళవారం ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జాన్‌బాబు మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు పైథాన్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ నేర్చుకుంటే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. టాస్క్ రిసోర్స్ పర్సన్ వి.రాకేశ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అకడమిక్ డైరెక్టర్ వి.చిన్నయ్యతో పాటు డి.సంధ్యారాణి, డాక్టర్ అనూష, వనజ, ట్రెనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, డాక్టర్ ఫరీద్‌బాబా పాల్గొన్నారు.

ప్రజాపోరుయాత్ర వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

చింతకాని: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14వ తేదీ నుంచి 21 వరకు జరిగే సీపీఐ ప్రజాపోరుయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు కోరారు. మండలంలోని నాగిలిగొండ గ్రామంలో ప్రజాపోరుయాత్ర పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించగా ఆయన మాట్లాడారు. బీజేపీ హఠావో – దేశ్‌కి బచావో.. అనే నినాదంతో ప్రజలను చైతన్యం చేయనున్నామని తెలిపారు. సమావేశంలో పదిమెల వెంకట నర్సయ్య, షేక్ చినజాన్, పంది శేఖర్, చాట్ల బాబు, కొమ్ము ఫిలిప్, పంది పుల్లయ్య, అద్దంకి ఏలియా, బలుగురి సుధాకర్, షేక్ బాషా పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రవీంద్రబాబు

సమ్మేళనానికి రాకపోవడం బాధాకరం

కారేపల్లి: బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి సింగరేణి జెడ్పీటీసీ సభ్యుడు వాంకుడోత్ జగన్ రాకపోవడం బాధాకరమని పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేను గెలిపించుకోవాలని చెప్పకుండా మాజీ ఎమ్మెల్యేను గెలిపించాలని సూచిస్తుండడం గర్హనీయమని పేర్కొన్నారు. సమావేశంలో వైస్‌ఎంపీపీ రావూరి శ్రీనివాసరావుతో పాటు పప్పుల నిర్మల, బానోత్ పద్మావతి, ముత్యాల సత్యనారాయణ, ఇస్లావత్ బన్సీలాల్, అడపా పుల్లారావు, తోటకూరి రాంబాబు పాల్గొన్నారు.

ఆర్టీసీ డీఎంకు సన్మానం

మధిర: మున్సిపాలిటీ పరిధిలోని బీసీ హాస్టల్ నుంచి విద్యార్థులను సీపీఎస్ పాఠశాలకు తరలించేందుకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయడం అభినందనీయమని, దీంతో విద్యార్థులు క్రమం తప్పకుండా స్కూల్‌కు వచ్చారని హెచ్‌ఎం ప్రభుదయాళ్ తెలిపారు. మంగళవారం మధిర డీఎం ఎస్.దేవదానంను ఆయన సన్మానించారు.


డీఎంను సన్మానిస్తున్న ప్రభుదయాళ్